# ప్రజావాణికి 64 ఫిర్యాదులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 17:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే



పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో ఘనంగా మాన్య శ్రీ కాన్సీరాం జయంతి వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 17:

భారతదేశ రాజకీయాల్లో చరిత్ర మైలురాయిగా నిలిచిన బహుజన వర్గాల రాజకీయ నాయకుడు మాన్య శ్రీ కాన్సీరాం గారి 91 వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం దుబాయ్ అల్ కోస్ లో ధర్మ సమాజ్ పార్టీ బహుజన నాయకులు,కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేక్




కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం డి.ఎస్.పి నాయకులు మాట్లాడుతూ "భారతదేశ రాజకీయాల్లో చరిత్ర మైలురాయిగా నిలిచిన బహుజన రాజకీయ యోధుడు, అణగారిన వర్గాలను అధికార సింహాసనంపై నిలిపిన గొప్ప నాయకుడు మాన్య శ్రీ కాన్సీరాం గారని ఆయన చూపిన సామాజిక పరివర్తన మార్గం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. కాన్సీరాం గారు చూపిన రాజ్యాధికార సాధన మార్గంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రయాణిస్తూ సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేస్తుందని రాబోయే రోజుల్లో బహుజనులే పరిపాలించే చైతన్యం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కిషోర్, శ్యామ్ కుమార్, సురేష్, శ్రావణ్, సంతోష్, దేవన్న, సునీల్, రంజిత్, ప్రవీణ్, భోజన్న, సురేష్, కిరణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు...

# శివ్వాపూర్, సాతెల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం...

ఎల్లారెడ్డి మార్చి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని శివ్వాపూర్, సాతెల్లి గ్రామాల్లో సోమవారం రూ. 5 లక్షలచొప్పున రెండు చోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రత్యేక చొరవతో ఆయా గ్రామాలకు సిసి రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని గుత్తెదారులకు ఆయన సూచించారు. తమ గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాతెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, శివ్వాపూర్ అధ్యక్షులు కంభం శంకర్, ఒడ్డె నర్సిములు, నాగరాజ్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సొసైటీ పాలకవర్గ పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగింపు....

**- డైరెక్టర్లకు పర్సన్ ఇన్చార్జి సర్టిఫికెట్లు అందజేసిన సీఈవో విశ్వనాథం**

ఎల్లారెడ్డి మార్చ్ 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గ సభ్యుల పదవి కాలాన్ని మరో 6 నెలల పొడిగిస్తూ జిల్లా సహకార అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు సీఈఓ విశ్వనాథం తెలిపారు. వీరి పాలకవర్గ గడువు గత ఫిబ్రవరి వరకు మాత్రమే ఉండేది. అనంతరం సకాలంలో సొసైటీ ఎన్నికల నిర్వహించకపోవడంతో మరో ఆరు నెలల పాటు వారి పదవీ కాలాన్ని పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వారికి జిల్లా సహకార శాఖ అధికారి నుంచి వచ్చిన పర్సన్ ఇన్చార్జి సర్టిఫికెట్ లతో పాటు జ్ఞాపికలు అందజేశామ న్నారు. అలాగే త్వరలోనే రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని తొందరపడి దళార్లకు విక్రయించకుండా సొసైటీ ఏర్పాటు చేయబోయే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ, మర్రి ప్రకాష్, నారాయణ, లక్ష్మణ్ నాయక్ పౌలు, బాలరాజ్, సత్యవ్వ, సొసైటీ సిబ్బంది ప్రభుదాస్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థి పై అతి కిరాతకంగా దాడి చేసిన టీచర్ భూమేశ్వర్ ను సస్పెండ్ చేయాలని విద్యాశాఖ అధికారికి వినతి..

**-ఎం.నరేంధర్ జిల్లా అధ్యక్షుడు PDSU**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 17:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత ఆర్మూర్ ఏరియల్ కమిటీ ఆధ్వర్యంలో భీంగల్ మండలం పల్లికొండ జడ్పీ హైస్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి పై దాడి చేసిన టీచర్ భూమేశ్వర్ ను సస్పెండ్ చేయాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్..మాట్లాడుతూ భీంగల్ మండలం పల్లికొండ గ్రామంలో గల జడ్పీ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి రిశిక్ అదే స్కూల్లో బోధిస్తున్న టీచర్ భూమేశ్వర్ క్లాస్ రూములలో దురుసుగా విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ తనకు ఇష్టం వచ్చినట్లు రైతులు వివరించడం జరిగిందని వారు అన్నారు. ఇద్దరు విద్యార్థులు చిన్న పార్టీ సంభాషణ చేసుకున్న తరుణంలో రిషిక్ అనే విద్యార్థి నిలబెట్టి అందరి ముందు బహిరంగంగా కట్టెతో దాడి చేయడం జరిగిందని వారు అన్నారు. అంతటితో ఆగకుండా టీచర్ భూమేశ్వర్ ఇంటెన్షన్ గా రిసిక్ విద్యార్థిపై దాడి చేస్తూ తల పలగొట్టడం జరిగిందని దాని మూలంగా తీవ్రమైన రక్తం వచ్చిందని వారు అన్నారు. కట్టెతో చితకబాదడం జరిగిందని వారు అన్నారు ఇదే సంఘటననే కాకుండా గతంలో టీచర్ భూమేశ్వర్ పై అనేకార పనులు ఇట్లాంటి దాడులు చేశారని గత ఆరోపణలు ఉన్నాయని వారు గుర్తు చేశారు..

అయినా టీచర్ భూమేశ్వర్లు ఇలాంటి మార్పు రాలేదని ఇదే రీతిలో ఎవరితోని ఏమవుతుందని అహంకారంతో విద్యార్థిపై దాడి చేయడం జరిగిందని వారు అన్నారు. అక్కడే ఉన్నటువంటి ప్రధాన ఉపాధ్యాయురాలు ఈ ఘటనపై విద్యార్థి సంఘాలుగా అడగడానికి వెళితే తనకు ఏమి తెలియనట్టుగా తన ప్రమేయం లేనట్టుగా తనకు సంబంధం లేనట్టుగా ఆమె వివరించాలని వారు అన్నారు.. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న విద్యార్థులపై దాడులు చేస్తున్న టీచర్ భూమేశ్వర్ ను సస్పెండ్ చేయాలని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా పాఠశాల వాతావరణాన్ని నెలకొల్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ అనిల్ జిల్లా నాయకులు వినోద్ అరుణ్ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి డిఎస్పీగా సుంకరి శ్రీనివాస్ రావు




ఎల్లారెడ్డి మార్చ్ 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి డిఎస్పీగా సుంకరి శ్రీనివాస్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటివరకు డిఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు హైదరాబాద్లోని డీజీపీ ఆఫీసుకు అటాచ్ అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన నూతన డిఎస్పిగా ఎల్లారెడ్డికి విచ్చేసిన సుంకరి శ్రీనివాస్ రావు కు బాధ్యతలు అప్పగించి, శుభాకాంక్షలు తెలిపారు. కాగా నూతన డిఎస్పీగా ఇక్కడికి విచ్చేసిన శ్రీనివాస్ రావు కు గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉందని సమాచారం. నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ గా, బోధన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో ఆయన పనిచేశారని పోలీసు వర్గాలు తెలిపాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన డిఎస్పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడి నుంచి రిలీవ్ అయిన డీఎస్పీ శ్రీనివాసులుకు స్థానిక పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# నూతన డిఎస్పిని కలిసిన కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డి మార్చి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి కి నూతన డిఎస్పీగా విచ్చేసిన సుంకరి శ్రీనివాస్ రావు ను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని నిజాంసాగర్ రోడ్డులో ఉన్న డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఇప్పటి వరకు ఇక్కడ డిఎస్పీగా పనిచేసి బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులకు కూడా శాలువ, పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన వెంట గంజి చిరంజీవి ఉ న్నారు.



# మొబైల్ ఫోన్ రికవరీ బాధితుడికి అందజేత





ఎల్లారెడ్డి మార్చ్ 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను సీఈఐ ఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సోమవారం అతడికి అందించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన నీరుడి వసంత తన ఒప్పో మొబైల్ ఫోను 2024 డిసెంబర్ 9వ తేదీన పట్టణంలోనే పోగొట్టుకుంద న్నారు. అనంతరం ఆమె మరుసటి రోజు తన మొబైల్ ఫోన్ పోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించి మొబైల్ ఫోన్ రికవరీ చేశామన్నారు. తన మొబైల్ ఫోన్ రికవరీ చేసి అందించిన ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 17.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని మంగాజ్ పల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోల్ల శ్రీనివాస్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న 2001 - 20002 బ్యాచ్ కి చెందిన స్నేహితులు తోటి స్నేహితుడు మృతి చెందిన పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. సోమవారం



వారి కుటుంబాన్ని పరామర్శించి, 15,000/- వేల రూపాయలు, 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శ్యామ్ రావు, జనార్దన్, గ్రామస్తులు కొమ్ము కుమార్, కొన్నింటి నరసింహులు, ఎల్లం, గణేష్, రమేష్, కొన్నింటి ప్రసాద్, జోగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ దేశానికి చేరిన తెలుగు ఉపాసకులు

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 17:

భారత దేశంలో పుట్టిన బౌద్ధం విశ్వవ్యాప్తంగా బలమైన ప్రభావం చూపిందన్న విషయం ప్రపంచానికి తెల్సిందే. ఇంతేగాకుండా పలు దేశాలు బౌద్ధాన్ని తమ రాజ్యధర్మంగా స్వీకరించిన ఘనత ఉన్నాయి. అందులో ఒక దేశం భూటాన్ దేశం. మన పొరుగు దేశం. ఇదే హ్యాపిఎస్ట్ దేశానికి సోమవారం రోజున రెండు తెలుగు రాష్ట్రాల నుంచియే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి మొత్తం 36మంది బౌద్ధ ప్రియులు పర్యటనలో ఉన్నారు. ఇట్టి మహత్తర పర్యటన బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ అధ్యక్షులు జీ. పరందాములు గారు చేశారు. మొదటి రోజున పర్యాటకులు భూటాన్ దేశంలోని అద్భుతమైన ప్రకృతి సౌదర్యాల్ని ఆస్వాదించారు. ఇక్కడి ప్రజల స్వభావాలు చాలా సున్నితంగా, ప్రేమతో పలకరింపులు, శ్రమజీవులు, ఆత్మీయతతో కలయికలు అనే మానవీయ విలువలు తమ భారతీయుల్ని చాల ఆకట్టుకున్నాయి. ఇదంతా బుద్ధుడి బోధనల ప్రభావమే అంటున్నారు మన ఉపాసకులు. ఈ యాత్ర ఐదు రోజుల పాటు జరగనున్నట్లు అధ్యక్షులు తెల్పారు.



# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు ముంబైకర్ల అభినందనలు

ముంబై, (ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 17:

మహారాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం ముంబై సాయన్ బస్ డిపో వద్ద ముంబైకర్లు కల్సి డాక్టర్ అద్దంకి దయాకర్ గారికి మనసార అభినందనలు తెల్పారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో డాక్టర్ దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి వచ్చినందుకు ముంబై నగరంలో ఆయన కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బత్తుల లింగం మాట్లాడుతూ దయాకర్ అన్నకు అట్టి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెల్పారు. ఇక ముందు మాట్లాడుతూ దయాకర్ గారు ఓ మంచి రాజనీతిజ్ఞుడు, రాజకీయ విశ్లేషకులు, తెలంగాణ ఉద్యమ నేత, నిరంతర క్రియాశీల నేతగా రాష్ట్రానికి సుపరిచితమైన మహనీయులన్న విషయం సమస్త బహుజన లోకానికి తెల్సిందే అంటూ లింగం కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం గౌరవ అధ్యక్షులు కె. రాజన్న, పదాదికారులైన అరె. కృపానందం, బైరి రాజేశ్వర్, అర్. మోహన్, కొండూరు గంగాధర్, రేశం రవి, ములుగు నర్సయ్య, గంగాధర్, సేనా గోపి, అంగరి రవి తదితరులు దిల్సే అభినందనలు తెల్పారు. చివర్లో మిఠాయిలు పంచి ఉత్సవం జరిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 17.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సత్తెమ్మ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో సోమవారం 6,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మండలంలో ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, అయ్యగల్ల రవి, బండ్ల స్వామి, అంజయ్యల రవి, ఆంజనేయులు, సంతు ఆర్ట్స్, అంకగళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్**

గజ్వేల్:17 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజకీయాలలో బీసీ ల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. సోమవారం బీజేపీ జగదేవపూర్ మండలాధ్యక్షుడు దాసరి అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా బలోపేతం చేయడానికి బిజెపి పార్టీ ప్రోత్సహిస్తుందన్నారు. బీసీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాజకీయంగా ఎదగాలని సూచించారు. బిజెపితో కలసి వస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూర్ పల్లి, ములుగు మండలాల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, శ్రీను, జగదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి మేడ అజిత్ రెడ్డి, బింగి భాస్కర్, మండల కార్యదర్శి బత్తుల.వెంకటేష్, నాయకులు వట్టెల శ్రీకాంత్ , మహిళా మోర్చా, వివిధ గ్రామాల గొల్ల కురుమ కార్యకర్తలు మహిపాల్, బింగి శేఖర్, అనిల్, సత్యనారాయణ, మల్లేశం, భాను, వెంకటేష్, యాదగిరి,మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన నాయిని సందీప్

గజ్వేల్:17 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన గజ్వేల్ బిజెపి నాయకుడు నాయని సందీప్ అనంతరం. మెదక్ ఎంపీ రఘునందన్ రావు




మాట్లాడుతూ అనతి కాలంలో బిజెపి సభ్యత్వ నమోదులో తనదైన ముద్ర వేసుకున్నారని, పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్ రావు, మనోహర్ యాదవ్,స్వామి, గంగాల నరేష్,తదితరులు పాల్గొన్నారు

## దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు బండారు రాజును సన్మానించిన ఎస్సార్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 17.

దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన బండారు



రాజుకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బండారు రాజు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైనందుకు గర్వంగా ఉందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు అయ్యేటట్టు చూడాలన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు అయ్యే విధంగా చూడాలని, అలాగే దళిత జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోరాడాలని, జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.

## హనీట్రాప్ లో ఆర్డినెన్స్ ఉద్యోగి

లక్నో : ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ ఆయుధ కర్మాగారానికి చెందిన ఉద్యోగిని అదుపులోకి తీసుకుంది. ఫిరోజాబాద్‌లోని హజ్రత్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఛార్జ్‌మెన్ రవీంద్ర కుమార్‌ను అరెస్టు చేసింది. పాకిస్తాన్‌కు చెందిన మహిళా ఏజెంట్ ఉచ్చులో చిక్కుకుని రహస్యాలను చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అతను ఆర్మీ, ఇస్రోకు సంబంధించిన రహస్య సమాచారాన్ని పాకిస్తాన్ నిఘా సంస్థ ఏజెంట్‌కు పంపుతున్నాడు. ఈ కేసులో ఏటీఎస్ కి రహస్య సమాచారం అందింది. దాని ఆధారంగా దర్యాప్తు నిర్వహించి రవీంద్ర కుమార్ తోపాటు అతని సహచరుడిని అరెస్టు చేశారు. ఆ మహిళ పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఏజెంట్‌గా పని చేస్తున్నట్లు జఖ ఏటీఎస్ పేర్కొంది.పోలీసుల విచారణలో ఆగ్రాలోని బుండు కాట్రా ప్రాంతానికి చెందిన రవీంద్ర కుమార్ 2006 నుండి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు వెల్లడైంది. అతను 2009 నుండి ఫిరోజాబాద్‌లోని హజ్రత్‌పూర్ ఫ్యాక్టరీలో ఛార్జ్‌మన్‌గా నియమితుడయ్యాడు. అయితే నేహా శర్మగా నటిస్తూ గత ఏడాది ఫేస్‌బుక్ ద్వారా రవీంద్రను సంప్రదించింది. తాను పాకిస్తాన్ నిఘా సంస్థలో పనిచేస్తున్నట్లు వెల్లడించినప్పటికీ, ఆమె అతడిని హనీ ట్రాప్‌లో పడేయగలిగింది. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన పత్రాలను ఆమెకు చేరవేసినట్లు తెలుస్తోంది. అతను రోజువారీ నివేదికలు, స్క్రీనింగ్ కమిటీ నుండి రహస్య లేఖలు, పెండింగ్‌లో ఉన్న అభ్యర్థన జాబితా, డ్రోన్‌లు, గగన్‌యాన్ ప్రాజెక్ట్ వివరాలతో సహా అత్యంత రహస్య సమాచారాన్ని పాక్ మహిళ ఏజెంట్‌తో పంచుకున్నాడని దర్యాప్తులో వెల్లడైంది. రవీంద్ర తన నంబర్‌ను చందన్ స్టోర్ కీపర్ 2 పేరుతో సేవ్ చేసుకున్నాడని, వారి లావాదేవీలను దాచిపెట్టాడని కనుగొన్నారు. ఆర్థిక ప్రోత్సాహకాలతో ప్రేరేపించిన, అతను వాట్సాప్ ద్వారా ఆమెకు రహస్య పత్రాలను పంపాడని నిర్ధారించారు.సోదాల సమయంలో, యుపి ఎటిఎస్ రవీంద్ర మొబైల్ ఫోన్‌లో సున్నితమైన సమాచారాన్ని కనుగొంది. వాటిలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, 51 గూర్ఖా రైఫిల్స్ రెజిమెంట్ సీనియర్ అధికారులు నిర్వహించిన లాజిస్టిక్స్ డ్రోన్ ట్రయల్స్ గురించిన రహస్య వివరాలు ఉన్నాయి. అతను పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ హ్యాండ్లర్లతో ప్రత్యక్ష సంభాషణను కొనసాగించాడని, భారతదేశ రక్షణ ప్రాజెక్టులకు సంబంధించిన నిఘా సమాచారాన్ని అందజేశాడని అధికారులు చెబుతున్నారు. అతని అరెస్టు తర్వాత, ఏటీఎస్ అధికారులు ఆగ్రా నుండి రవీంద్ర సహచరులలో ఒకరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వాట్సాప్ చాట్‌లు, వర్గీకృత పత్రాలతో సహా డిజిటల్ ఆధారాలను ఏజెన్సీ స్వాధీనం చేసుకుంది. వీటిని ఇప్పుడు దర్యాప్తులో భాగంగా విశ్లేషిస్తున్నారు.

## ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ అయినా ముక్కు నేలకు రాస్తా

హైదరాబాద్ : ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం, ఇక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, తన జనగామ నియోజకవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో మొత్తం 127 గ్రామాలు ఉన్నాయని, ఆ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు.తన నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో అయినా ప్రభుత్వం నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి శపథం చేశారు.

# ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా...

హైదరాబాద్ : అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు? రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెన కాడుతున్నారు .. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లే అసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు.. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణభవన్‌కు వచ్చిన కేసీఆర్...అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్ధేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడింది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీబాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు.. రెండవరోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం జరిగినా కేసీఆర్ డుమ్మా కొట్టడం



చర్చనీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసన సభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సంద ర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్‌ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. ఆయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

## భారీగా పెరిగిన భూముల రేట్లు


వరంగల్ : వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి.మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూత పడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైర వీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది.ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది.గెలుపు గుర్రం లాంటి పార్టీకిరాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.ఈ నేపథ్యంలోనే ఈపీఠంపై కన్నేసిన నేతలు.. ఢిల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ?

మహబూబ్ నగర్ : శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుతెలిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిధిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోల్ లో స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్ప



టికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది. డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

## భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు



ఖమ్మం : దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పటలేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు. అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్స వం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణా హుతి పలుకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడించారు.రామయ్య బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మార్చి నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

హైదరాబాద్ : డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.



# గజ్వేల్ - చేగుంట రహదారిపై రైతుల నిరసన

## చెఱుకు శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమణ.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 17.

తలపున గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నప్పటికీ తమ పంట పొలాలకు నీరు రావడంలేదని దానితో పంటలు ఎండిపోతున్నాయని మెదక్ జిల్లా చేగుంట మండలం, దౌల్తాబాద్ మండలం పలు గ్రామాలకు చెందిన రైతులు దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ చౌరస్తాలోని రామయంపేట కెనాల్ వద్ద సోమవారం రోడ్డుపై టెంట్లు వేసి బైఠాయించి సాగు నీటి కోసం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. చేగుంట-గజ్వేల్ ప్రధాన రహదారి కిలోమీటర్ల పొడవున్న వాహనాలు ఎక్కడెడక్కడ నిలిచిపోయాయి.

చేగుంట మండలం పోతన్ పల్లి, పోతంశెట్టిపల్లి, మక్కరాజుపేట, చందాయిపేట, కసాన్ పల్లి, దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి, నర్సంపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 500 మంది రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్డుపై బైఠాయించి తమ పంట పొలాలకు గోదావరి ద్వారా సాగునీరు అందించి తన పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. నాయకులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తమ బాధలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా రోడ్డుపై టెంట్ వేసుకొని బైఠాయించడంతో కిలోమీటర్ల పొడవునా వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. తమకు కాలువల ద్వారా నీరు అందించేందుకు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సీఐ రైతులకు సూచించారు. రైతులు ప్రభుత్వం నుంచి హామీ వచ్చేవరకు ధర్నా విరమించేది లేదని రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తా.

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

రామాయంపేట కెనాల్ ద్వారా చేగుంట మండలం పలు గ్రామాలకు గోదావరి సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగు నీరు కోసం రోడ్డుపై రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని ఆయన ఇందుప్రియల్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారి బాధలను విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చేపడుతున్న ఆందోళన న్యాయమేనని, కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్ని గ్రామాలకు సాగు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిరంతరం సాగునీరు వచ్చే విధంగా వచ్చే సంవత్సరం జనవరి కల్లా రైతులు ఆగాల్సి ఉంటుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి రామాయంపేట కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, నాయకులు వెంగళరావు, నవీన్, శ్రీకాంత్, స్వామి, ప్రవీణ్, నర్సింలు ఆయా గ్రామాల నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి పేరు తెచ్చేలా క్రీడాకారులు తయారుకావాలి




మల్కాజిగిరి,మార్చ్17(ప్రజా కలం ప్రతి నిధి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత, నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిధిగా హాజరయ్యారు.ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ క్రీడలపై పాలకుల తీరు మారాలని అన్నారు,140కోట్ల జనాభా ఉన్న మనదేశంలో అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ సాధించడానికి నానా తంటాలు పడుతున్నామని, మనకన్నా చిన్న దేశాలు అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ ను చాలా సాధారణంగా సాధిస్తున్నారని అన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలు క్రీడలకు ప్రాధాన్యత మరియు అధిక నిధులు కేటాయించడమే అని వారు అన్నారు.కానీ మన దేశంలో క్రీడల్లో రాజకీయ జోక్యం, వివక్షత వంటి కారణాల వలన క్రీడలకు అన్యాయం జరుగుతుందన్నారు.క్రీడలను స్వతంత్రంగా నడిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.

రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ స్థాపన ద్వారా క్రీడలకు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత ద్వారా ఒలింపిక్స్ లో పతకాల సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.భగత్ సింగ్ పేరిట క్రికెట్ నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ బృందాన్ని వారు అభినందించారు.ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెందిన ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్ గా ఉన్నారు.విజేతలకు ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్.బోస్,సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి,సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యారా నరేష్,ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్ ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్,ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్,కళ్యాణ్, అనిల్,హేమంత్,బాలు, విజయ్,మహేష్ పాల్గొన్నారు.

# మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ప్రమాణ స్వీకారం

## కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి బొమ్మకూరు ప్రశాంత్ కుమార్ లను సన్మానించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు బొక్క జంగారెడ్డి



మహేశ్వరం, మర్చి 17, (ప్రజా కలం)

మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ప్రమాణ స్వీకారం చేసిన కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, బొమ్మకూరు ప్రశాంత్ కుమార్ లకు మాజీ జడ్పీటీసీ సభ్యులు బొక్క జంగారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లు మాట్లాడుతూ మా పైన నమ్మకం తో డైరెక్టర్ గా నియమించిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేనా గారి లక్ష్మ రెడ్డి కి బొక్క జంగారెడ్డి గారి కి ప్రతి నాయకునికి కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వచ్చే ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేస్తామని గుర్తు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, మహ్మద్ రహీమ్, అల్వాలా మహేందర్, భుసరమోని మల్లేష్, కాల్వ శ్రీనివాస్, కాల్వ ఇంద్రసేన, రాజ, వంశీ ఏండి మస్తాన్, వినోదు గాదె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గం డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోధ పాండురంగా రెడ్డి

మహేశ్వరం, మార్చి 17(ప్రజా కలం )

మహేశ్వరం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం డైరెక్టర్ గా తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబెర్ బోధ పాండురంగా రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి నా వంతు నిరంతర కృషి చేస్తానని అన్నారు. నిరంతరం రైతుల పక్షాన నిలబడి రైతుల సంక్షేమాన్ని కట్టుబడి పార్టీ ఏదైనా ఉందంటే కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఏక కాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసి రైతుకి ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. తాను రైతు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తెలుసుకొని కాంగ్రెస్ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు.



# శివ కేశవ దేవాలయ భూమి ఆలయానికి వదిలిపెట్టాలి

- రోడ్డు కబ్జా చేసి మసీదు కడితే పట్టించుకోరు
- అదే ఆలయ భూములను ఎలా కబ్జా చేస్తే పట్టించుకోరా
- 800 చరిత్ర కలిగిన ఆలయ భూమిని కబ్జా చేసి మా భూమి అంటే ఎలా
- ఎండోమెంట్ పురావస్తు శాఖ తనిఖీ చేసి ఆలయానికి రక్షణ కల్పించాలి
- ఆలయానికి గతంలో ఎంత భూమి ఉందో అంత భూమి తిరిగి ఇవ్వాలి
- ఆలయ భూమి ఆలయానికి ఇచ్చేవరకు పోరాటం ఆగదు
- మహేశ్వరం నియోజకవర్గం హిందువులందరూ తరలి రావాలి
- విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్
- విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మండల రాజు
- బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ






మహేశ్వరం, మర్చి 17, (ప్రజా కలం)

రోజురోజుకు హిందువుల ఆలయానికి రక్షణ లేకుండా పోతుందని హిందువుల ఆలయాల భూములపై కన్నేసి భూ బకాసురులు కబ్జా చేస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మండల రాజు,బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మరియు వివిధ క్షేత్రాల వివిధ పార్టీల ఆధ్వర్యంలో మంకల్ రెవెన్యూ మహేశ్వరం గేట్ ఆయిల్ మిల్ వెనకాల ఉన్నటువంటి శివ కేశవ దేవాలయం సంబంధించిన ల్యాండ్ కబ్జా గురించి సోమవారం నాడు యొక్క దేవాలయం దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. దానితోపాటుగా పూజలు అభిషేకాలు నిర్వహించి ఈ యొక్క దేవాలయానికి సంబంధించిన భూమిని కబ్జాదారుల నుండి విముక్తి చేసుకోవాలని నిర్ణయించామని అన్నారు.గతంలో ఒక పూజారి దేవాలయానికి రక్షణగా ఉండేవాడు సేవ చేసుకుంటూ భూ కబ్జాదారులు అతని బెదిరించి వినకపోవడంతో అతని ఇదే కోనేరులో చంపి వేశారని కానీ ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇదంతా హిందువులంతా ఐక్యమత్యంగా లేకపోవడం వల్ల జరుగుతుందన్నారు. అదే ముస్లింలు ఎక్కడ పడితే అక్కడ కబ్జా చేసి మసీదు కడితే ఎవరు పట్టించుకోరు వాటి దరిదాపులో కూడా పోరు దేవాలయం భూములు కబ్జా చేస్తే ఎవరూ పట్టించుకోరు ఇదంతా హిందువుల ఐక్యమత్యం లేకపోవడం వల్ల జరుగుతున్న మహేశ్వరం నియోజకవర్గం ఇతర ప్రాంతాల నుంచి హిందువులంతా ఐక్యమంతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆలయ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అంతవరకు పోరాటం జరుగుతుందన్నారు. ఇంకా జరుగుతున్న ఎండోమెంట్ పురావస్తు శాఖ నిదురపోతున్నాయని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మండల రాజు, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ, వివిధ పార్టీల నాయకులు కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ బోద యాదగిరిరెడ్డి, శ్రావణ్, యాదయ్య , వీహెచ్పీ అధికారులు మండల ఈశ్వర్, వినోద్, వెంకట్ రాజేష్, సురేష్, మరి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీసులు ప్రాణదాతలు




## ఫలించిన సిపిఆర్ శిక్షణ

**సికింద్రాబాద్ మార్చ్ 17 ప్రజాకలం ప్రతినిధి**

ట్రాఫిక్ ను నియంత్రణ చేయడం వారి వృత్తిలో భాగం. అదే సమయంలో వాహనదారులకు ప్రాణం పోయడానికి తాము వెనుకాడమని పోలీసులు తెలిపారు. వాహనం నడుపుతూ ఆకస్మాత్తుగా కిందికి ఒదిగిపోయిన ఓ వాహనదారుడు కి బేగంపేట ట్రాఫిక్ పోలీసులు తక్షణ వైద్య సేవలు అందించారు.

సదరు యువకుడికి సిపిఆర్ చేసి గాంధీ హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్సలు అందించారు. బేగంపేట్ ప్రకాష్ నగర్ జంక్షన్ వద్ద నిత్యము రద్దీ ఉంటుంది. ఒక వ్యక్తి నొప్పి పడుతూ నేలపై పడి కుప్పకూలిపోయారు. ఘటనను చూసిన కానిస్టేబుల్ ఆనందం,షైక్ అబ్దుల్ హుస్సేన్ వెంటనే ప్రథమ చికిత్సలో భాగంగా ప్రాణ రక్షణ సీపీఆర్ అందించారని ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించిగా ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారని ఈ సందర్భంగా వివరించారు. సరియైన సమయంలో సిపిఆర్ చేసి ప్రాణాలు పోసిన కానిస్టేబుల్స్ అధికారులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ సి.వేణు గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, నార్త్ జోన్ ట్రాఫిక్ గి.శంకర్ రాజు, ట్రాఫిక్ సీఐ పాపయ్య, ఎస్ఐ డి.ఆనంద్ కుమార్, డి.రాజు, ఎ.అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐక్యతకు నిలయం భారతీయ ఉత్సవాలు

**-గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**




**కంటోన్మెంట్ మార్చి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

దీపం వెలిగితే కాంతులు వెల్లడి అవుతాయి. అదే మాదిరిగా మంచి తలంపులు ఆలోచనలు వస్తాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వెల్లడించారు. బోయినపల్లి మనోవికాస్ నగర్‌లో భారత్ భారతికళా సంగమం,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్ ఆధ్వర్యంలో భారతి, ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్ జాతీయ సమగ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, గౌరవ అతిథిగా వినయ్ పాత్రలే, జాతీయ అధ్యక్షుడు భరత్ భారతి, ప్రత్యేక అతిథిగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్, చెన్నై వ్యవస్థాపక అధ్యక్షుడు బి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు ఎన్ఐఎంహెచ్ డైరెక్టర్ బి.వి రామ్ కుమార్, విద్యార్థులు తో కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ఆర్థికంగా ఎదిగినవారు పేద ప్రజలను చేరదీసి సమానత్వంతో భిన్నత్వాలను పోగొట్టుకుంటూ ముందుకు పోతే, రానున్న రోజుల్లో భారతదేశం ఎదురులేని శక్తిగా, ప్రపంచ దేశాల్లో సరాసరిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో దేశంలోని 14రాష్ట్రాలకు చెందిన దివ్యంగుల విద్యార్థిని, విద్యార్థులు, కళాకారులు తమ అక్కల ప్రదర్శనలు ప్రదర్శించి ఆహ్వానితులను ఆకట్టుకున్నారు. విభిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ వారంతా ఏక తాటిపై నడుస్తారని, ఇలాంటి సాంస్కృతిక కళా కార్యక్రమాల ద్వారా ఐకమత్యం చాటుకుంటూ ముందుకు పోవటానికి ఆస్కారం జరుగుతుందని గవర్నర్ అన్నారు. అనేక భాషలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులం అంటే అందరికీ ఉత్సవం వస్తుందని విష్ణు దేవ్ వర్మ అన్నారు. మన ఆచారాల్లో ఒక సందేశం ఉంటుందని వెల్లడించారు. వాటిని గౌరవిస్తూ ముందుకు నడవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేశం నుంచి రాష్ట్రాలు చెందిన వివిధ కళాకారులు పాటు వికలాంగుల కళాకారులు కూడా వారి నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులను గవర్నర్ అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, పిడబ్ల్యూడిలు,ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రోతలను అలరించారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, ఎన్ఐఈపీఐడి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమే

**ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది -గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



**హైదరాబాద్, మార్చి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు. పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరిహా తదితరులు పాల్గొన్నారు.









# వినియోగదారుల చట్టాల పై విద్యార్థులకు అవగాహన

## మోసాలకు చెక్ పెట్టేలా catco కసరత్తు

**హైదరాబాద్, మార్చి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

మార్కెట్ లో జరిగే మోసాలకు చెక్ పెట్టాలంటే కనీస అవగాహ తప్పనిసరి అని వినియోగదారుల ఫోరం నాయకులు స్పష్టం చేశారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు తలపెట్టారు. CATCO ఆధ్వర్యం లో విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థు లకు అవగాహనా




సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభు సదస్సుకు అధ్యక్షత వహించగా CATCO ఉపాధ్యక్షుడు(తెలంగాణా స్టేట్)సంపత్ కుమార్ గోపాల్ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. మార్కెట్లో జరిగే కల్తీ మోసాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. వినియోగదారుల చట్టం, హక్కులు, కేసుల నమోదు ఎలా చేయాలి ? అనుచిత వ్యాపార ప్రకటనలతో పాటు కల్తీల పై ఫోరం లో కేసు వేసి గెలిచిన తన అనుభవాన్ని వివరించారు. ఈ సదస్సులో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వినియోగదారుల దినోత్సవం పై విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస,వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథులచే మెమోంటోలు,సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగ అధిపతి జె.అనితారాణి, ప్రొఫెసర్ ఆంజనేయులు, శ్రీనివాస్ ఇతర లెక్చరర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్ లో నీటి సమస్య లేకుండా చేస్తాం

**- కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్**

**సొంత నిధులతో పవరు బోరు వాల్స్ మరమతులు**

**మల్కాజిగిరి,మార్చ్17,(ప్రజా కలం ప్రతినిధి)**

మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ లో ని అన్ని కాలనీలో వేసవికాలంలో నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం



ఆమె గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్,ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా పవర్ బోరు కు సంబంధించిన నీటి వాల్స్ పాడైపోవడంతో నీటి సరఫరా ఇబ్బందిగా ఉందని అక్కడి కాలనీ వాసులు కార్పొరేట్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ 10 నీటి వాల్స్ వరమతులకు సొంత నిధులు ఇచ్చి మరమ్మతులు చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాములు,బైరు అనిల్, సిద్ధిరాములు,నరహరి రావు, నగేష్ గౌడ్,మల్లేష్ యాదవ్, మర్రి శీను,సూర్య ప్రకాష్, శ్రీను,శశి,హబీబ్,పద్మ, శైలజ,లక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నేడు జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- మహేశ్వరంలో ఉన్న అన్ని గ్రామాలను ఫోర్త్ సిటీలో విలీనం చేసే వరకు పోరాటం**

**- సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి**

**మహేశ్వరం, మర్చి 17, (ప్రజా కలం)**

మహేశ్వరం ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరుతూ మహేశ్వరం మండల కేంద్రంలో నేడు జరగబోయే అఖిల పక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీలతో కలిసి అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో జె ఏ సి ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. మహేశ్వరం మండల కేంద్రం కర్నాటి మనోహర్ బిల్డింగ్ లో మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరుగుతున్నాయి ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అన్ని పార్టీ నాయకులు మహేశ్వరం ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రఘుపతి కోరారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com